## ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షల వెల్లువ



ఉప్పల్ : దసరా ఉత్సవాల్లో భాగంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ఉప్పల్‌కు చెందిన నాయకులు ఇర్షాద్‌ఖాన్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు పుష్పగుచ్ఛం అందజేసి, దసరా శుభాకాంక్షలు తెలిపారు.



ఘట్‌కేసర్: దసరా పండుగ సందర్భంగా ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని సోమవారం ఘట్‌కేసర్ బీఆర్‌ఎస్ నాయకులు కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



కీసర: దసరా పండుగను పురస్కరించుకొని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన బీఆర్‌ఎస్ నేతలు

## అభివృద్ధికి నిధులు కేటాయించండి



జడ్సీ రవికిరణ్‌కు వినతి పత్రాన్ని అందిస్తున్న కార్పొరేటర్ రాజ్యలక్ష్మి

**నేరేడ్‌మెట్, అక్టోబర్ 14:** వినాయకనగర్ డివిజన్ అభివృద్ధి కోసం నిధులను కేటాయించాలని కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి కోరారు. ఈ మేరకు సోమవారం జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ ఎన్.రవి కిరణ్‌ను కార్పొరేటర్ రాజ్యలక్ష్మి కలిశారు. ఈసందర్భంగా డివిజన్‌లో నెలకొన్న రోడ్లు, కమ్యూనిటిహాల్స్ అభివృద్ధి పనులపై చర్చించారు. పనులకు కావాల్సిన నిధులను మంజూరు చేసి ఆదేశాలు జారీ చేయాలని కార్పొరేటర్ రాజ్యలక్ష్మి వినతి పత్రాన్ని అందజేశారు. అందుకు సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ త్వరలో పనులను మంజూరు చేసే దృష్ట్యా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్44 రోడ్డులో మహాత్ముల విగ్రహాలను ఏర్పాటు చేయాలి



కమిషనర్ నాగిరెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న కౌన్సిలర్ జాకట దేవరాజ్, నాయకులు.

**మేడ్చల్, అక్టోబర్ 14 :** ఎన్‌హెచ్44 రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని అత్వెల్లి గ్రామం వద్ద తొలగించి మహాత్మా గాంధీ, బాబాసాహెబ్ అంబేద్కర్, సుభాష్‌చంద్రబోస్, స్వామి వివేకానంద, వేమన విగ్రహాలను వెంటనే యథా స్థానంగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ మేరకు మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డికి సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జాకట దేవరాజ్, నాయకులు రోయ్యపల్లి మల్లేశ్‌గౌడ్, శ్రవణ్‌గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులకు ఆహ్వానం

**శామీర్‌పేట, అక్టోబర్ 14 :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల జగద్గిరిగుట్ట కళాశాలలో పార్ట్ టైమ్ అతిథి ఒప్పందం ప్రాతిపాదికన పని చేయడానికి అధ్యాపక ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇష్రత్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. కామర్స్ పార్ట్ టైమ్ అతిథి ఒప్పందం ప్రకారం బోధించేందుకు ఆసక్తిగల మహిళా అభ్యర్థులు ఈనెల 16లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పీజీలో 55 శాతం మార్కులతో ఉత్తీర్ణులైన అర్హులని సెట్, నెట్ పీహెచ్‌డీ చేసి బోధన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుందని పేర్కొన్నారు.

## ఐటీఐలో ప్రవేశానికి దరఖాస్తులు

**మేడ్చల్, అక్టోబర్ 14:** మేడ్చల్ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ)2024-25 , 2024-26 విద్యా సంవత్సరానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మేడ్చల్ ప్రిన్సిపాల్ హనుమనాయక్ కోరారు. ఈ మేరకు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. మేడ్చల్ ఐటీఐలో ఇండస్ట్రీయల్ రోబోటిక్ అండ్ డిజిటల్ మానిఫ్యాక్టరింగ్, అర్టషన్ యూసింగ్ అడ్వాన్స్ టూల్, బేసిక్ డిజైనింగ్ అండ్ వర్టివల్, అడ్వాన్స్ సీఎన్‌సీ మెకానిక్ టెక్నిషియన్, మిషన్ ఎలక్రిషన్ వార్టివల్ కోర్సుల్లో కొత్త సీట్ల భర్తీకై 10వ తరగతి పాసై పద్నాలుగు సంవత్సరాలు నిండిన వారి నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు పేర్కొన్నారు. WWWITI.TELANGANA.GOV.IN ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని కోరారు. ఈనెల14 నుంచి 19వ తేదీఉదయం 11 గంటలలోపు మేడ్చల్ ఐటీఐ ప్రిన్సిపాల్ కోరారు.

## పోచారం కౌన్సిలర్ మృతి



కౌన్సిలర్ హిమ(ఫైల్)

**ఘట్‌కేసర్,అక్టోబర్14:**పోచారం మున్సిపాలిటీ8వార్డు ఆర్‌జీకె కౌన్సిలర్ బైరా హిమ (53)అనారోగ్యంతో సోమవారం మృతి చెందింది. రెండు నెలల క్రితం అనారోగ్యాన్నిగురై ప్రైవేటు దవాఖానలో చేరి చికిత్స పొందుతున్నారు. ఉన్నటుండి సోమవారం దవాఖానలోనే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ప్రస్తుతం ఆమె భర్త ఐలయ్య,పిల్లలతో అన్నోజిగూడలోని ఆర్‌జీకెలో నివాసం ఉంటుంది. అంత్యక్రియలు మంగళవారం స్వగ్రామైన యాద్రాది జిల్లా గౌరాయిపల్లిలో జరుగుతాయని కుటుంబ సభ్యులు వివరించారు.ఈ సందర్భంగా చైర్మన్ కొండల్‌రెడ్డి, వైస్ చైర్మన్ రెడ్యానాయక్,తోటి కౌన్సిలర్లు, సిబ్బంది కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

# ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి



అల్వాల్ సర్కిల్‌లో డీసీ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకుడు సయ్యద్ మోసిన్

**మేడ్చల్ కలెక్టరేట్, అక్టోబర్14:** ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సూచించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి 33 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజల సమస్యలను పరిష్కరిస్తాం..**



ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

**మల్కాజిగిరి:** ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణిలో డీసీకి రాజీవ్‌నగర్ బస్తీలోని సమస్యలు పరిష్కరించాలని బీఆర్‌ఎస్ నాయకుడు సయ్యద్ మోసిన్ వినతిపత్రం అందజేశాడు. ఈ సందర్భంగా డీసీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బస్తీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ, స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. స్ట్రీట్ లైట్లకు టైమర్ పనిచేయక రోజంతా లైట్లు వెలుగుతున్నట్లు ఫిర్యాదులు వచ్చాయని, వెంటనే టైమర్లకు మరమ్మతులు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ శ్రీకాంతి, ఏఎంసీ నరసింహారెడ్డి, ఏఈ రవళి, ఏఎంహెచ్‌ఓ రజిని, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిపై పోరాటం చేయాలి




సదస్సులో మాట్లాడుతున్న ప్రతినిధులు

**ఉప్పల్, అక్టోబర్ 14:** భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్(బెల్) ఆధ్వర్యంలో ఉప్పల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విజిలెన్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్ కంపెనీ జీఎం డా.సీహెచ్.విశ్వనాథం మాట్లాడుతూ దేశ ఆర్థిక, రాజకీయ, సామాజిక పురోగతికి అవినీతి అవరోధంగా మారిందన్నారు. ప్రతి ఒక్కరూ అవినీతికి వ్యతిరేకంగా కలిసికట్టుగా పనిచేయాలన్నారు. అనంతరం అవినీతి వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్, వ్యాస రచన పోటీలు నిర్వహించారు. బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాలప్రిన్సిపాల్ డా.విజయ్‌కుమార్, ఎజీఎం ప్రకాశ్‌రావు, విజిలెన్స్ అధికారి రూత్ బెక్కం, మహేందర్‌రెడ్డి, ఫణిమాధురి, రమేష్‌బాబు, కళాశాల అధ్యాపకులు పి.విజయ్‌కుమార్, విశ్వనాథ్‌కుమార్, వైస్‌ప్రిన్సిపాల్ డా.రవిప్రసాద్, డా.రాజశ్రీ, డా.సీహెచ్.సత్యనారాయణ, డా.జి.తిరుపతయ్య, కె.గీత, ఎస్.యుమన, డా.వి.శ్రీనివాస్‌రావు, డా.ఆర్.చంద్రసాగర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కమిటీలపై నేడు అవగాహన సదస్సు

**శామీర్‌పేట, అక్టోబర్ 14 :** ఇందిరమ్మ కమిటీలపై అవగాహన సదస్సును జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వైఎస్ గౌడ్ కోరారు. ఈ మేరకు ప్రకటన సోమవారం విడుదల చేశారు. మంగళవారం ఉదయం 11గంటలకు తూంకుంట మొగుళ్ళ వెంకట్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో శామీర్‌పేట మండల నాయకులకు అవగాహన సదస్సు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి సకాలంలో హాజరు కావాలని ముఖ్య అతిథులుగా నియోజకవర్గ ఇన్‌చార్జి వజ్రేశ్‌యాదవ్, జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, నక్క ప్రభాకర్ గౌడ్‌లు విచ్చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**ఘట్‌కేసర్,అక్టోబర్14:** గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్టేషన్ పరిధిలోని కొండాపూర్ గ్రామంలో సోమవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. తెల్లవారు జామున గుర్తు తెలియని వాహ నం ఢీకొట్టడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడి వద్ద లభించిన ఆధార్ కార్డు వివరాల ప్రకారం గట్టు సాయి ఇంద్రనీల్ గౌడ్(31) తండ్రి రామాగౌడ్, వీగం, ఆదిలాబాద్‌గా ఉందని పోలీసులు తెలిపారు.మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. కేసు నమో దు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

**ఉప్పల్,అక్టోబర్14:** బైక్‌ను లారీ ఢీట్టింది. దీనితో బైక్ వెళ్తున్న ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.ఈ ఘటన నాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. నాచారం కౌండిన్యనగర్‌కు చెందిన శ్రీదత్త స్నేహితుడితో కలిసి వాకింగ్ వెళ్లాడు. తిరిగి బైక్‌పై నాచారం వైపుగా వస్తున్నాడు. ఈ క్రమం లో నాచారం అనుఫర్నీచర్ సమీపంలో బైక్‌ను వెనుకనుంచి వచ్చిన లారీ ఢీకొట్టింది. దీనితో బైక్‌పై వెళ్తున్న దత్తు, మోహిత్ తీవ్రంగా గాయపడ్డారు. వీరిని ఓ దవాఖానకు తరలించారు. బాధిత కుటుంబసభ్యుల ఫిర్యా దు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## వృద్ధుడు అదృశ్యం



యాదగిరి(ఫైల్)

**మల్కాజిగిరి, అక్టోబర్ 14:** వృద్ధుడు అదృశ్యమైన సంఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై గణేష్ బాబు కథనం ప్రకారం... మౌలాలి భరత్‌నగర్‌కు చెందిన యాదగిరి(60),ఇంట్లోనే ఉంటున్నాడు.గతబుధవారం భార్య లక్ష్మీబాయి ఇండ్లలో పనికి వెళ్లింది. మధ్యాహ్నం ఇంటికి వచ్చి చూస్తే భర్త కనిపించ లేదు. ఆయన కోసం వెతికినా ఆచూకీ దొరకలేదు. దీంతో భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## 'ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి'

మియాపూర్, అక్టోబర్ 14: శబరిమలలో ఈ మకర విలుక్కు నుంచి 80 వేల మంది భక్తులను మాత్రమే దర్శనానికి అనుమతిస్తామని తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని శబరిమల మణికంఠస్వామి గ్రూప్, అఖిల భారత అయ్యప్ప ధర్మ ప్రచార సభ డిమాండ్ చేసింది. అయ్యప్పస్వామి దర్శించుకోవాలని ప్రపంచ వ్యాప్తంగా స్వాములు, భక్తులు పరితపిస్తుంటారని, ఇలాంటి పరిస్థితుల్లో భక్తుల సంఖ్యలో నిర్భందం విధించడం సరికాదని ధర్మ ప్రచార సభ జాతీయ ప్రధాన కార్యదర్శి భేతి తిరుమల్‌రావు, మణికంఠ స్వామి గ్రూప్ ఫౌండర్ యాప తిరుమల్‌రావు సోమవారం మీడియాకు తెలిపారు. భక్తుల మనోభావాలను పక్కన పెట్టి ఇలా సంఖ్యాపరమైన నిబంధలను ఎట్టి పరిస్థితుల్లో ఆమోదించబోమన్నారు. లక్షల సంఖ్యలో భక్తులు విచ్చేసినా తగు వసతులు కలిపించడంపై ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు చర్యలు చేపట్టాల్సింది పోయి చేతులెత్తేయడం అసమంజసమని తిరుమల్‌రావు, తిరుమల్ పేర్కొన్నారు. తమ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోని పక్షంలో అయ్యప్ప స్వాములంతా కలిసి ఉద్యమిస్తామని వారు స్పష్టం చేశారు.

## కార్మికుడికి వేతనం

మియాపూర్, అక్టోబర్ 14: స్పైపర్స్ సెక్యూరిటీ కాం ట్రాక్ట్ ఆర్టీసీ కూడలిలో సెక్యూరిటీ గార్డుగా పని చేసిన కృష్ణారావుకు ఆ సంస్థ నుంచి రావాల్సిన నెలన్నర వేతనాన్ని బీఆర్‌టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ యాజమాన్యం ద్వారా ఇప్పించారు. విధులు మానేసిన కృష్ణారావుకు ఇవ్వాల్సిన వేతనం విషయంలో రవి సింగ్ సెక్యూరిటీ సంస్థతో మాట్లాడి బకాయి వేతనాన్ని ఇప్పించారు.



ఎల్‌ఐజీ కాలనీలో ఇండ్లమధ్యన నిలిచిన మురునీరు;



కాలనీలో డ్రైనేజీలోకి వెళ్లని మురుగునీరు.

## పోచారం ఎల్ ఐజీ కాలనీలో కనిపించని స్వచ్ఛత

**ఘట్‌కేసర్,అక్టోబర్14:** స్వచ్ఛతాహీసేవా కార్యక్రమం బ్యానర్లు,ఫొటోలకే పరిమితమైంది.దీనికి ఉదాహరణే పోచారం మున్సిపాలిటీ పరిధిలోని ఎల్‌ఐజీ కాలనీలో పందుల సంచారం,మురుగునీరు రోడ్లపై రావడం,బ్లాక్‌ల మధ్యన మురుగునీరు నిలిచి అపరిశుభ్రంగా తయ్యారైంది.కాలనీలో సమస్యలు పరిష్కారం కావడం లేదని కాలనీ వాసులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు పట్టించుకోని సమస్యలను పరిష్కరించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## డిగ్రీ కళాశాలల బంద్‌పై ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి

అంబర్‌పేట, అక్టోబర్ 14 : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఓయూ, కేయూ యూనివర్సిటీల పరిధిలో ఉన్న డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు నిరవధికంగా కళాశాలల బంద్‌కు పిలుపునిచ్చాయని, ఈ బంద్‌పై ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోనగిరి మధు, పొడపంగి నాగరాజు అన్నారు. పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం విద్యానగర్‌లోని సీపీ భవన్‌లో మధు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బంద్‌తో మధ్యతరగతి విద్యార్థుల చదువు ఆగమయ్యే పరిస్థితి నెలకొందని అన్నారు. ఒకపక్క డిగ్రీ సెమిస్టర్ ఎగ్జామ్ ఫీజులు కట్టి ఎగ్జామ్స్‌కు విద్యార్థులు ప్రిపేర్ అవుతున్న వేళ డిగ్రీ కళాశాలలు బంద్ చేయడం దారుణమని అన్నారు. తక్షణమే తెలంగాణ ప్రభుత్వం డిగ్రీ కళాశాలల యాజమాన్యాలతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంద నవీన్, సహాయ కార్యదర్శులు గుర్రం అజయ్, నరసింహారెడ్డి, కోశాధికారి మామిడాల మహేశ్, కార్యవర్గ సభ్యులు తీగల శ్యామ్, మాదారపు నాగరాజు, మామిడాల ప్రవీణ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.




పీడీఎస్‌యూ సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు మధు

## వ్యక్తి ఆత్మహత్య

**దుండిగల్, అక్టోబర్14:** వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దుండిగల్ పోలీసుల కథనం ప్రకారం.. సారెగూడం గ్రామంలో శ్రీశైలం(40), సౌజన్య దంపతులు నివాసముంటారు. వీరికి ఇద్దరు పిల్లలు.మద్యానికి బానిసైన శ్రీశైలం తరచూ తాగి ఇంటికి వస్తుంటాడు. ఈనేపథ్యంలో ఆదివారం రాత్రి మద్యం తాగి వచ్చిన శ్రీశైలంకు భార్యతో గొడవ జరిగింది. దీంతో అతను ఇంటి మూడో అంతస్థు పైనుంచి కిందకు దూకాడు. తీవ్రంగా గాయపడ్డ బాధితుడిని సూరారంలోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.



మాదాపూర్‌లోని ఇనార్బిట్‌మాల్ 15 వసంతాలను పూర్తి చేసుకుంటున్న సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు మాల్ సెంటర్ హెడ్ శరత్ బెలవాడి పేర్కొన్నారు. కార్యక్రమాల్లో భాగంగా బతుకమ్మ సంబురాలు, ఫ్లాష్‌మాబ్‌లు, లైవ్ బ్యాండ్‌లను ప్రదర్శించినట్లు తెలిపారు. దీంతోపాటుగా మాల్‌కు విచ్చేసిన చిన్నారులకు క్రిప్సీ క్రీమ్ డోనట్స్‌ను కాంప్లిమెంట్స్‌గా అందజేసినట్లు తెలిపారు. *– కొండాపూర్, అక్టోబర్ 14*

## పది రూపాయల నాణాలు చెల్లుబాటు అవుతాయి

మన్సూరాబాద్, అక్టోబర్ 14: పది రూపాయల నాణాలు చెల్లుబాటులో ఉన్నాయని యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఎల్బీనగర్ బ్రాంచ్ మేనేజర్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. నాగోల్ డివిజన్ పరిధి రాక్‌టౌన్ కాలనీలోని యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఎల్బీనగర్ బ్రాంచ్‌కు విచ్చేసిన ఖాతాదారులకు పది రూపాయల నాణాలను ఆయన అందజేశారు. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు పది రూపాయల నాణాల చెల్లుబాటుపై ఖాతాదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పది రూపాయల నాణాలు వినియోగంలో ఉన్నాయని.. ఎవరైనా పది రూపాయల నాణాలు తీసుకోనట్లయితే సదరు వ్యక్తులపై ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. పది రూపాయల నాణాల విషయంలో ఎవరూ సంకోచించ వద్దని నిర్భయంగా వాటిని తీసుకుని వాడవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది నరేందర్, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు

పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్‌లో నిర్వహించిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి మారబోయిన రవికుమార్ యాదవ్‌తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. *– శేరిలింగంపల్లి, అక్టోబర్ 14*

## తుల్జా భవానీ అమ్మవారి గుడికి కాలినడక యాత్ర



తుల్జా భవానీ అమ్మవారి ఆలయానికి ఫతేనగర్ కనకదుర్గ ఆలయం నుంచి పలువురు భక్తులు కాలినడక యాత్ర చేపట్టారు. సోమవారం ఫతేనగర్ జవహర్‌కాలనీలోని కనకదుర్గ దేవి, శీతలాదేవి, కాళికాదేవి ఆలయం నుంచి పలువురు భక్తులు కాలినడకన బయలు దేరారు. ఆయా భక్తులకు ఆలయ పూజారి ఆశీస్సులు అందించారు. ఆలయానికి చేరుకోవడానికి నాలుగు రోజులు సమయం పట్టవచ్చని పూజారి పేర్కొన్నారు. *– బాలానగర్, అక్టోబర్ 14*

## సీఎం సహాయ నిధి పేదలకు వరం

మియాపూర్, అక్టోబర్ 14: కొండాపూర్ డివిజన్ కొత్తగూడ గ్రామానికి చెందిన శివ శంకర్‌రెడ్డికి అత్యవసర వైద్య సేవల నిమిత్తం సీఎం సహాయ నిధి ద్వారా రూ.5లక్షల ఆర్థిక సాయం నిధుల మంజూరు పత్రాన్ని పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ సోమవారం తన నివాసంలో అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పేదలకు భరోసాగా నిలుస్తున్నదని పేర్కొన్నారు.. ఈ పథకం సాయంతో పేదలు కార్పొరేట్ దవాఖానలలో ఉచితంగా వైద్యం పొంది తమ అనారోగ్యాలను నయం చేసుకుంటున్నారని గాంధీ పేర్కొన్నారు. తన నిరంతర సేవల ద్వారా ఆపన్నులకు ఆపన్న హస్తం అందిస్తూ కొండంత మనో ధైర్యాన్నిస్తున్నదన్నారు. దరఖాస్తుదారులకు సకాలంలో సహాయం అందించేలా తాను ఎప్పటికపుడు కృషి చేస్తున్నట్లు చైర్మన్ గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి, చంద్రమోహన్,కుమార్ పాల్గొన్నారు.



సీఎం సహాయ నిధి మంజూరు పత్రాన్ని అందిస్తున్న పీఏసీ చైర్మన్ గాంధీ

## విద్యుత్ తీగలపై పడిన మెటీరియల్ సప్లై మిల్లర్ లిఫ్ట్

కొండాపూర్, అక్టోబర్ 14 : కొండాపూర్‌లోని రాఘవేంద్రకాలనీలో సోమవారం ప్రమాదవశాత్తు మెటీరియల్ సప్లై మిల్లర్ లిఫ్ట్ 11కేవీ విద్యుత్ తీగలపై పడిపోవడంతో తీగలు తెగిపోయాయి. సంఘటన జరిగిన సమయంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. నిర్మాణ పనులు సాగుతున్న భవనం ప్రక్కనే ఉన్న స్కూల్‌కు దసరా సెలవులు ఉండడంతో, కాలనీ రోడ్డుపై సైతం జనాలు లేకపోవడం వల్ల ప్రమాదం తప్పిందని కాలనీ వాసులు వాపోయారు. లిఫ్ట్ పడిపోయిన భవనానికి సైతం అనుమతులు లేవంటూ, జీహెచ్‌ఎంసీ అధికారులు పరిశీలించి, చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాద సమయంలో ఎవరు లేకపోవడంతో ప్రాణ నష్టం జరిగేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్, జీహెచ్‌ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు సదరు నిర్మాణదారుడిపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు.

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి దసరా శుభాకాంక్షలు



దసరా పండుగను పురస్కరించుకుని అల్లాపూర్ డివిజన్‌కు చెందిన బీజేపీ ఓబీసీమోర్చా మేడ్చల్ జిల్లా కార్యదర్శి సుదర్శన్ ముదిరాజ్ ఆ పార్టీ నేతలతో కలిసి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిపి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసి, అయోధ్య రామ మందిరం ఫొటోను అందజేశారు. కిషన్‌రెడ్డిని కలిసిన వారిలో బీజేపీ నేత వెంకట్రామ్‌రెడ్డి, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.– అల్లాపూర్